
# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

తన మీద తనకే కోపం వచ్చింది రీటాకు– తన కోర్కెకూ, సిగ్గుకూ లంగరందదని తెలిసి కూడా కోర్కెను చంపుకోలేనందుకు. తప్పంతా తనే భరించడం కష్టం కాబట్టి కొన్నాళ్లకి తల్లిని తప్పుబట్టడం మొదలెట్టింది.

తల్లి సనాతన క్రిస్టియన్ అవడం ఒక రకంగా చిక్కులు తెచ్చిపెట్టింది. 'ఇలా కూచోకూడదు, అలా నవ్వకూడదు, ఫలానా ఆలోచనలు మనసులోకి కూడా రానివ్వకూడదు' అంటూ చచ్చే ఆంక్షలు పెట్టేది. తప్పదు కాబట్టి ఆవిడ చెప్పిన ప్రకారమే నడుచుకొనేది. కానీ మనసు నెవరాపగలరు? మానసికంగా తన కిష్టం వచ్చినన్ని కలలు కనేది.




తన కలల రాకుమారుణ్ణి తనకు నచ్చిన విధంగా మలచుకొంది. అతడు తనకిష్టమైన పనులన్నీ ఏవిధంగా బెరుకూ, సంకోచం లేకుండా చేసేవాడు.

డేవిడ్ భర్తగా లభించినప్పుడు రీటా సంతోషించింది. తన కలల రాకుమారుడికీ, అతనికీ చూపులలో పోలికలున్నందుకు. మరి అంతరంగం, ఇష్టా యిష్టాలు ఎలాటివో? పెళ్లయి రెండు నెలలయినా ఆ విషయాలు గ్యారంటీగా చెప్పలేని స్థితిలో ఉంది తను. మంచివాడు సరసుడు. కానీ శృంగారంలో అతని అభిరుచులు సరసమైనవా? లేక ... తనలా ... కాస్త ... విభిన్నమైనవా? ఏమో, ఎలా తెలుస్తుంది? అతను మొదటి రాత్రి చెప్పాడు – 'భార్యాభర్తల మధ్య అరమరికలుండకూడదు. ఇద్దరూ ఇష్టాయిష్టాలు చర్చించుకొని సంసారం చేస్తే తృప్తిగా సాగుతుందని. నిజమేనని తలూపింది తను.


అయినా మనసులో మెదిలే రకరకాల ఆలోచనలను పైకి చెప్పడం ఎలా? తన తల్లి అంటూండేది– 'భర్త దగ్గిర కూడా మితిగా ప్రవర్తించాలని'. 'మితి' అన్నదానికి ఒక్కొక్కళ్లు ఒక్కొక్కలా అర్థం చెప్పకోవచ్చు. 'తాను చేస్తే శృంగారం, వేరొకరు చేస్తే వ్యభిచారం అనే మెంటాలిటీ కూడా ఉండవచ్చు మగాళ్లకి. 'ఫలానా విధంగా చేద్దాం' అని మగడంటే అది 'స్త్రీని మెప్పించడం ఎరిగిన మగాడి కౌశలం' అని అర్థం చెప్పవచ్చు. అదేమాట భార్య కనక అంటే 'సంసారి లక్షణమేనా ఇది?' అని తిట్లు తినవచ్చు. ఒకసారి మనసులోని మాటపైకి చెప్పేసాక 'అబ్బే, నా ఉద్దేశ్యం అది కాదు' అని మాట తిప్పకోవడం కష్టం. ముందులో ఓ ముద్ర పడిపోయాక మన ప్రతీమాటా, ప్రతీ చేష్టా భర్త వేరేలా అర్థం చేసుకోవచ్చు. 'తను కోరిన విధంగా నేను చేయలేదు కాబట్టి అలా చేసే మగాడి కోసం పాకులాడుతోందేమో' ననుకోవచ్చు.

ఎందుకొచ్చిన గోలంతా ఇది? నోర్మూసుకొని భర్త ఎలా ఉంటే దానికి అనుగుణంగా ప్రతిస్పందిస్తూ ఉంటే పోలా? తర తరాల నుంచీ స్త్రీ యొక్క 'ఇమేజ్' భర్త కోరికల ప్రకారం ప్రవర్తించడమే కదా! కావాలంటే చీరలూ, నగలూ కోరవచ్చు కానీ సంసారం చేసే విధానంలో మాత్రం 'ఈ విధంగా చేయండి. ఆ పోజులో చేయండి' అని అడిగినట్టుగా కథల్లో, సినిమాల్లో ఉండదు గదా! ఆ 'ముగ్ధ' ఇమేజ్‌కు విరుద్ధంగా తను ప్రత్యేకంగా ఏదైనా కోరితే డేవిడ్ తెల్లబోవచ్చు. ఎంత సంస్కారం ఉన్న మొగుడైనా ఇలాటివి భరించడేమో! డేవిడ్ సంస్కారం ఎటువంటిదో తనకు మాత్రం ఏం తెలుసు? మెత్తగా ఆప్యాయంగా మాట్లాడగానే సంస్కారవంతుడని ఎలా అనగలం? ఏదైనా సంకటస్థితి వచ్చినప్పుడు తెలుస్తుంది. ఎలా ప్రవర్తిస్తాడో, ఏపాటి సంస్కారం ఉందో!

తన కోరికను తీర్చడానికి అతని వల్ల కాకపో


వచ్చు లేదా అతను ఇష్టపడకపోవచ్చు. ఆ విషయం దాపరికం లేకుండా చెప్పేస్తే 'పోనీలే' అని తను సరిపెట్టుకుంటుంది. కానీ తన అశక్తత కప్పిపుచ్చుకోవడానికి 'నువ్విలాటిదానివి, అలాటిదానివి' అని విరుచుకుపడితే ? అందువల్ల నోర్మూసుకొని భర్తకే ఆ కోరిక పుడితే బాగుండునని మొక్కులు పెడుతూ కూచోడం మంచిది.

కానీ డేవిడ్‌కు ఆ కోరిక పుడుతుందన్న నమ్మకం ఏమిటి? పెరిగిన వాతావరణం మీద ఆధారపడి ఉంటాయి ఇలాటి విషయాలు. తామిద్దరూ హిందువుల్లో పుట్టినా ఈ విషయంలో బాగుండేదేమో. హిందువుల గుళ్లల్లో కూడా ఇలాటి



బొమ్మలుంటాయి. ఋషుల్లాటివాళ్లు కూడా రకరకాల భంగిమల్లో జీవితాన్ని అనుభవిస్తున్న శిల్పాలుంటాయి. 'కామ సూత్ర'లాటి పుస్తకాలు కూడా హిందువులే రాసారు కదా! మరి ఇంట్లో వాతావరణం ఎలా ఉంటుందో! ఖజురాహో బొమ్మలు ఇళ్లలో పెట్టుకుంటారు కదా! అది చూసైనా అలా చేద్దామని ఊహలు వస్తాయేమో. తమ బెడ్ రూమ్‌లో అవి తెచ్చిపెడితే?

తమది వరసగా ఉన్న రెండున్నర గదుల ఇల్లు. ఊళ్లోనే ఉన్నారు కాబట్టి అత్తమామలు ఎవ్వడైనా




చూడ్డానికి రావచ్చు. బెడ్ రూమ్ ఓ పక్కకు ఉంటే కాస్త ప్రైవసీ ఉండేది. వీధి గదిలోంచి వంటింట్లోకి బెడ్ రూమ్ గుండానే వెళ్లాలి. బెడ్ పక్కన ఇలాటి బొమ్మలు పెడితే వాళ్ల కంటబడతాయి. అసహ్యంగా ఉంటుంది.

భర్త అప్పుడప్పుడు వాళ్ల ఆఫీసు నుండి మాగ జైన్లు తెస్తూంటాడు. అందులో అర్ధనగ్నంగా ఉండే అమ్మాయిల బొమ్మలే తప్ప ఆడా, మగా కలి సున్న బొమ్మలుండవు. అలాటివి ఏవైనా ఉంటేనైనా భర్తకు అయిడియా వచ్చేదేమో. ఇప్పుడేం చేయాలి?'

ఆలోచించి, ఆలోచించి రీటా ఓ పత్రికలోని సెక్స్ సమస్యల గురించిన కాలమ్‌కి ఉత్తరం రాద్దా మనుకొంది. తన పేరుతో కాకుండా ఏదో మగవాడు ప్రశ్న అడిగినట్టుగా రాస్తే, వాళ్లు జవా బిస్తే, అది భర్తకు యాధాలాపంగా చూపించి అతని బుద్ధిని అటువైపు మరలించవచ్చు కదా అనుకొంది. ఉత్తరం ఎవరి పేర రాయాలి? తెలుగు మగవా ళ్లలో ఉండే అతి 'కామన్' పేరు సుబ్బారావు. ఆ పేరు రాస్తే తను రాసినట్టు ఎవరూ కనుక్కోలేరు. ఊరు పేరు కూడా మారిస్తే మరీ మంచిది. 'కె. సుబ్బారావు, గుడివాడ' అంటే బాగుంటుంది. ఇక ప్రశ్న ఎలా రాయాలి? 'నా భార్య ఫలానా చోట ముద్దు పెట్టుకోమంటుంది. పెట్టవచ్చా?' అని అడిగితే ప్రశ్న వేసుకోరు. ఆ కాలమ్ కొన్ని యేళ్లగా చదవగా, చదవగా తను గమ నించింది ఏమిటంటే మగవాళ్లకు ఎప్పుడూ ఒకటే చింత – 'సెక్సు సామర్థ్యం తగ్గిపోతుందని'. 'బాహుమూలములలో వెంట్రుకలు పెరిగినవి. తీసి వేసినచో వివాహమునకు అనంతరం నా భార్యను తృప్తిపరచగలనా?' వంటి ప్రశ్నలు చూసింది.

అందువల్ల ఆ విధంగా ప్రశ్న తయారు చేయ వచ్చు. ఇక కోరిక గురించి ఎలా రాయాలి? – నా భార్య – 'అన్ యూజువల్ ప్లేసెస్'లో ముద్దుపెట్టమంటుంది' అనా? ఇంగ్లీషులో రాయ కూడదేమో! తెలుగేమిటో? 'అసాధారణ ప్రదేశాలు' అనా? అబ్బే! ఇదేం తెలుగు? తికమకగా ఉంది. బాగోలేదు. ఆ 'మధ్య భాగం' అంటే? "నా భార్య తన మధ్యభాగములో ముద్దు పెట్టుకోమని కోరుచున్నది. అట్లు చేసిన రతిలో నా సామర్థ్యము తగ్గిపోవునా?" – కె.సుబ్బారావు, గుడివాడ. రాసి చూసుకుంది. బాగుంది. చాలా బాగా వచ్చింది. నేచురల్‌గా ఉంది. కానీ హేండ్ రైటింగ్ మార్చి రాస్తే మంచిదేమో! మగాళ్ల చేతిరాత ఇంకోలా ఉంటుందేమో?

మళ్లీ గాసింది. డేవిడ్ లెటర్‌పాడ్ తీసి పైన పేరూ, అదీ చింపేసి ఎడం చేత్తో రాసి చూసింది. అక్షరాలు తనకే అర్థం కాలేదు. నలిపిపడేసి కుడి చేత్తోనే ఇంకోసారి రాసింది. 'మగాళ్లలో ఆడవాళ్ల హేండ్ రైటింగ్ ఉండవచ్చుగా. అటువంటివాడు రాసాడనుకొంటారు'. అని సరిపెట్టుకొంది. కవ రులో ఉత్తరం పెట్టేసి, అన్నంపెట్టి అంటించేసి, పోస్టు చేసివచ్చి 'హమ్మయ్య' అనుకొంది.

భర్త ఆ మేగజైన్ కొనుక్కు తెస్తూంటాడు. పంపించిన వారం నుండీ దాని గురించి ఎదురు చూసేది. భర్త పుస్తకం పట్టుకురాగానే ఆతృతగా అతని చేతిలోంచి లాక్కునేది – అతను కాళ్లు కడుక్కోడానికి వెళ్లగానే గబగబా పేజీలు తిప్పి చూసేది. రెండు వారాలు ఇలాగ గడిచేసరికి భర్త అడగనే అడిగేడు – 'ఏమిటీ హడావుడి? ఆ పత్రిక కోసం ఎందుకంత ఆరాటం?' అని. 'అబ్బే, సీరి యల్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటేనూ...' అంటూ ఏదో సర్దిచెప్పేసింది.

నాలుగో వారానికి ఆ ఉత్తరం అచ్చయ్యింది. తను పంపినట్టే వేసారు. ఏ మార్పులూ చేయ కుండా. తన పేరు కాకపోయినా కె.సుబ్బారావు, గుడివాడ అన్న పేరు అచ్చులో చూడగానే గర్వంగా ఫీలయింది. గుడివాడలో ఎవరైనా కె.సుబ్బా రావు ఇది నేను పంపలేదని పోట్లాటకొస్తే? తన పిచ్చిగానీ, ఆ ఊళ్లో ఆ పేరుతో ఎంత మంది ఉంటారో!

సమాధానం చాలా నిరుత్సాహంగా ఉంది. 'ఎవరు ఎక్కడ ముద్దాడినా రతి సామర్థ్యంలో మార్పు రాదు' అని. ఏదో పార్లమెంటు ప్రశ్నోత్తరా లలా ఉంది. మామూలుగా అయితే ఏదడిగినా వాళ్లు ప్రశ్నలో భావాన్ని ఊహించి, అడక్కపో యినా బోల్డంత సమాచారం ఇచ్చేవారు. ఫలానా ప్రశ్న అడగడానికి పాఠకుడు సిగ్గుపడుతున్నాడని గ్రహించి. కానీ దీనికి అతి క్లుప్తంగా, అంటీ ముట్టనట్లు సమాధానం ఇచ్చేరు.

ఇది భర్తకు చూపిస్తే లాభం ఉంటుందాని అనుమానం వచ్చింది రీటాకు. అయినా మన ప్రయత్నం మనం చేద్దామని ఆ వేళ రాత్రి 'చూసారా? ఈ ప్రశ్న తమాషాగా ఉంది' అంటూ పట్టుకెళ్లి డేవిడ్ కిచ్చింది. అతను ఆ రోజు పేపరు చదువుతున్నాడు. 'ఉంచు, తర్వాత చూస్తాములే' అన్నాడు.

'అబ్బ, పేపరు ఎప్పుడూ ఉండేదే. వీడు చూడండి, వెధవ సందేహాలూ వీడూనూ' అంటూ పుస్తకాన్ని అతని కంటికీ పేపరుకీ మధ్య పెట్టింది. ఇక గత్యంతరం లేక పేపరు పక్కన బెట్టి, మొగుడు పుస్తకం కేసి చూసి చదివి, 'వేశ్యల దగ్గర కెళ్లమని ఎవడేద్చాడు?' అంటూ పేపరు అందుకోబోయేడు.

'అబ్బ అదికాదండి, దాని కిందది' అని వేలు పెట్టి చూపించింది రీటా. 'ఇదా' అంటూ చదివి 'మధ్యభాగం అంటే...' అన్నాడు డేవిడ్. 'ఖర్మ' జవాబిచ్చిన వాడిక్కూడా ఈ మాటకు అర్థం తెలీకనే అంత క్లుప్తంగా జవాబిచ్చేడేమో అనుకొని ఊరుకొంది.

'మనవాళ్లకు రతి సామర్థ్యం గురించి ఒకటే వర్రీ ఎప్పుడూ! లేకపోతే ఏదో ఊడబొడిచేసినట్టు, అంటూ జనరల్ కామెంట్ ఒకటి పారేసి పేపర్లో మునిగిపోయాడు డేవిడ్.

తర్వాత మూడు రోజులయినా అతనిలో ఏ మార్పూ కనబడలేదు రీటాకు. ఎప్పటి లాగానే మామూలుగా 'కన్వెన్షనల్' గానే చేసుకుపోతు న్నాడు. తను ప్రస్తావించిన దానిపై అతని దృష్టి పోకపోవడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది. ఆలో చించగా తమ పెళ్లయిన కొత్త రోజుల్లో జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది.

ఆ ఆదివారం మధ్యాహ్నం పెళ్లిలో వచ్చిన గిఫ్టు లలో అక్కరలేనివి దాచేస్తానంటూ అటకెక్కాడు డేవిడ్. నాలుగు వాటాలకు కలిపి ఒకటే అటక. చెక్క పలకలతో వేయడం వలన మధ్యలో సందులు ఏర్పడి పక్క వాటాలో జరుగుతున్నది కనబడుతుంది కూడా. అటకెక్కిన డేవిడ్ పది నిమి షాలకు గబగబా దిగివచ్చి 'మాట్లాడకుండా పైకి రా, తమాషా చూపిస్తాను' అన్నాడు. తనూ అట కెక్కి మొగుడు చూపించిన వీర్రాజుగారి వాటాలోకి చూసింది.

వీర్రాజు వెర్రి ఆవేశంతో ముద్దులు పెడుతు న్నాడు పనిమనిషి సీతాలు తమకంతో వణుకు తుంది. అంతకంతకు వీర్రాజు రెచ్చిపోసాగాడు. అసాధారణమైన రీతిలో వాళ్ళు పెనవేసుకున్నారు. దృశ్యం రోమాంచితంగా వుంది.

మనిషి ఎలుగుబంటిలా ఉంటాడు – నల్లగా– ఒళ్లంతా వెంట్రుకలొకటి. భార్య కుందనపు బొమ్మలా ఉంటుంది. ఈయన పనిమనిషి చేత ఇలాటి పనులు చేయించుకోడమెందుకో? సీతాలు

మాత్రం? మనిషి చక్కగా, కళగా ఉంటుంది. చలాకీగా తిరుగుతుంది. పని శుభ్రంగా చేస్తుంది. డబ్బు కోసం ఇలాటి పనులు చేస్తుందంటే తలచుకోడానికే జుగుప్సగా ఉంది. కళ్లారా చూడడమంటే భరించశక్యంగా లేదు. తను గబగబా దిగివచ్చేసింది.

డేవిడ్ ఇంకో అయిదు నిమిషాలయ్యేక, బహుశా వాళ్ల పని పూర్తయ్యేక అయ్యుంటుంది, వచ్చాడు ముసిముసిగా నవ్వుతూ 'ఎలా వుంది సినిమా?' అన్నాడు కన్ను కొడుతూ. 'రోత వుట్టింది' అంది తను కసిగా. 'చక్కటి పెళ్లాం ఉండగా ఆయనకిదేం బుద్ధి?' అంది. 'పెళ్లాం ఒప్పుకోదేమో ఈ రకంగా తృప్తిపరచడానికి. అవిడ ఏ పెత్తనాలకో వెళ్ళగా చూసి సీతాలు చేత చేయించుకొంటున్నాడు" అన్నాడు డేవిడ్ అదేదో అతి సాధారణ విషయం అయినట్టు. 'ఏమో బాబూ, మొత్తం వ్యవహారమంతా కంపరమెత్తిస్తోంది నాకు' అంది తను. ఇక అతనేం మాట్లాడలేదు.

బహుశా డేవిడ్ అనుకొని వుంటాడు. 'మొత్తం వ్యవహారం' అంటే భర్తను 'అలా' తృప్తిపరచడం కూడా తన కిష్టం లేదని. అందుకే మళ్లీ ఆ ప్రస్తావన ఎప్పుడూ తేలేదు. మామూలు పద్ధతులంటేనే తన కిష్టమనీ, వేరే వేరే రకాలుగా ప్రయోగాలు చేయడమంటే తనకి అసహ్యమనీ అనుకొంటున్నాడేమో! 'భార్యాభర్తల మధ్య ఎలా ఉన్నా తన కిష్టమేనని అతనికి చెప్పడం ఎలా? సందర్భం కుదరద్దా?' రెండు వారాలు పోయేక ఓ నాటి రాత్రి అంతా అయిపోయాక అలిసిపోయి తను చేతులు పైకి పెట్టి పడుక్కొని ఉంది. లేచే ఓపిక కూడా లేనట్టు మగతగా కళ్లు మూసుకుని పడుక్కుంది. డేవిడ్ బాత్‌రూమ్‌కి వెళ్లి వచ్చి పక్కన చేరాడు. "నీ ముఖానికి చేతులు రెండూ చుట్టి అలా పడుక్కుంటే ఎలా ఉందో తెలుసా? చంద్రుడికి గుడి కట్టినట్టుంది" అన్నాడు రొమాంటిక్‌గా.

"చిన్నప్పుడు చదివిన తెలుగు పద్యాల్లోంచి ఉపమానాలు కాపీ కొట్టేస్తున్నారు. నిజానికి చంద్రుడి మొఖం మీద గుంటలుంటాయి తెలుసా?" అంది తను అతన్ని ఉడికిస్తూ.

"అంటే ఏమిటి అర్థం? నీ ముఖం మీద కూడా పళ్లతో గాట్లు, గుంటలూ పెట్టాలంటావా?" అంటూ మొఖం మీద మొఖం పెట్టి అడిగేడు. తను కళ్లు మూసుకొని "ఏం చెయ్యాలో, ఏం చెయ్యకూడదో అన్నీ నన్ను అడిగే చేస్తున్నారా?" అంది. పెదాల మీద ముద్దుకోసం ఎదురుచూస్తూ. ముద్దు చప్పుడు వినబడి, "ఛ, ఛ, అదేమిటి? అక్కడ పెట్టారు?" అంది.

"గర్భ గుడికి వెళ్లబోయే ముందు ద్వారపాలకులను మచ్చిక చేసుకోవద్దూ?"

"అయితే మాత్రం? చెమట వాసన వేయదూ?"

"నాకేం తెలియలేదు. ఈసారి అవతలి వైపు పెట్టినప్పుడు పరీక్షిస్తాను." అంటూ అతను తలకాయ వంచబోతూంటే తను చేతులు వాల్చేసింది.

"ఏం మనిషో బాబూ" అంటూ వగలు పోయింది.

నిజానికి తనకి అది చాలా బాగుంది. అతను బలవంతంగా చేతులు పైకెత్తి తననుకొన్నది చేసి తీరతాడని ఆశించింది.

కానీ అతను అతి సిన్సియర్‌గా, "సరే, నీ కిష్టం లేకపోతే వద్దులే. నేను మొదటి రోజే చెప్పాను. భార్యాభర్తల్లో ఎవరూ ఇంకొకరి మీద తన ఇష్టం రుద్దకూడదని. ఫర్వాలేదులే "అంటూ ప్రయత్నం మానేసి పక్కకు చేరి ఒంటిమీద చెయ్యి మాత్రం వేసి పడుక్కొన్నాడు.

తను చాలా ఆశాభంగం పొందింది. అతనికీ, తనకూ నచ్చిన పని అది. తన శృంగార సంభాషణ అతను సరిగ్గా అర్థం చేసుకొని ఉంటే ఇద్దరూ స్వర్గం అంచుల్ని మరొకసారి తాకి ఉండేవారు. అంతా భగ్నమయిపోయింది.

ఇది జరిగేక రీటాకు అర్థమయిపోయింది– తన భావాన్ని విప్పి చెప్పేలా మళ్లీ ఇంకొక ఉత్తరం రాయకపోతే లాభం లేదని. ఈసారి ఆడది రాసినట్టే రాయాలి.

'నేను వివాహితను. నా నాభి ప్రాంతంలో నా భర్త చేత ముద్దు పెట్టించుకోవాలని నా కోరిక' బాగుంది. పేరు? లక్ష్మి. పి. లక్ష్మి, తెనాలి ... బాగుంది. తన చేతిరాత గుర్తు పడతారా పత్రికవాళ్లు? తెనాలి ఊరు పేరు రాసి ఈ ఊళ్లోంచి పోస్టు చేస్తే ... ఆ పోస్టు ముద్ర చూసివాళ్లు కనుక్కొంటే? తన అడ్రసుకు రాలేరు. కానీ ఇదేదో బోగస్ ఉత్తరం అనుకొని జవాబివ్వకపోతే? ఒక్కొక్కప్పుడు పోస్టల్ ముద్ర సరిగ్గా పడనే పడదు. ఖర్మ కాలి దీనికి మాత్రం స్పష్టంగా పడితే? తెనాలిలో ఉన్న ఫ్రెండ్స్‌కి కవర్లో పెట్టి పంపి వాళ్లను పోస్టు చేయమంటే? కథోగిథో అని చెప్పచ్చు! 'పడిందా? లేదా?' అని వాళ్లు వాకబు చేస్తే? ఎందుకొచ్చిన గొడవ! ఇక్కడే పోస్టు చేసేద్దాం అనుకొని మళ్లీ ఎందుకైనా మంచిదని ఇంటి దగ్గర పోస్టు బాక్స్‌లో కాకుండా బజారు కెళ్లినప్పుడు అక్కడి బాక్స్‌లో పడేసింది.

ఈ ఉత్తరమూ అచ్చయింది. డేవిడ్ తీరిగ్గా ఉన్నప్పుడు – "చూడండి, ఎంత సిగ్గులేకుండా రాసిందో ఈవిడ" అంటూ, మొహం చిట్లిస్తూ చూపించింది– డేవిడ్ ప్రశ్నా, జవాబూ అంతా చదివేడు. జవాబు చాలా విపులంగా ఇచ్చారు. ఇటువంటి కోర్కెలు మానవ సహజం, ఉత్తేజకరం... అంటూ అంతా చదివి. "సిగ్గులేకపోవడమేముంది? ఎవళ్లిష్టం వాళ్లది" అంటూ పుస్తకం తిరిగిచ్చేసాడు.

సంభాషణ ఎలా పొడిగించాలో రీటాకు తెలియలేదు! తన కిష్టం లేకపోయినా తనను ఒప్పించడానికి ప్రయత్నిస్తాడేమో ననుకొంది. 'ఏమో బాబూ, మీ ఇష్టం' అందామనుకొంది. అతని రియాక్షన్‌కి ఏ అర్థం చెప్పుకోవాలో తెలియలేదు. ఒకటి మాత్రం నిశ్చయం. ఒకవేళ తను బయటపడి ఆ కోరిక కోరినా అతను తప్పుగా అనుకోడు! అంతవరకూ నయం! తన సిగ్గుపోకుండా అతనిలోనే ఆ కోరిక పుట్టేట్లా బీజం వేసింది. వేచి చూస్తే సరి!'

వారం పది రోజులు దాటినా ఏ ఫలితం కనబడలేదు. రీటా ఆశ వదులుకొంది. ఒక రోజు డేవిడ్ పుట్టుమచ్చల శాస్త్రం పుస్తకం ఒకటి పట్టుకొచ్చాడు. రాత్రి ఇద్దరూ కలిసి అది చదివేటప్పుడు బొడ్డు చుట్టూ ఉండే పుట్టుమచ్చల వల్ల ఫలితాల గురించి మాట్లాడుకొంటూండగా 'నీకు ఇలాటి పుట్టు మచ్చ వుంది కదా!' అన్నాడు డేవిడ్.

'ఉందా? నాకు తెలియదే!' అంది రీటా.

'ఉన్నట్టే గుర్తు. చూద్దాం పట్టు. అద్దం తీసుకొస్తే నీకూ చూపిస్తా'.

'వద్దు బాబూ మీరు లైటు వేసి చూస్తే నాకు సిగ్గు'

'పోనీ బాటరీ లైటు వేసి చూద్దాం' అంటూ డేవిడ్ లైట్లు ఆర్పేసి బాటరీ లైటుతో చూడనారంభించేడు. రీటాకు అలజడి. అతని మొహం ఆ ప్రాంతంలో తిరుగుతూండటం చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. 'ఇదే మంచి సమయం' అంటూ ఆమె మనసు హెచ్చరించింది. బిడియం పోరాడి, పోరాడి ఓడిపోయింది. ఆమె తన రెండు చేతులా భర్త తలను అదిమింది.

భర్త కంగారుపడలేదు. ఆమె భావం గ్రహించినవాడిలా ఆమె కోర్కె తీర్చాడు. ఆమె ఊహించిన దానికంటె ఎక్కువ దూరం పోయాడు. ఒక అయిదు నిమిషాల తర్వాత తలపైకెత్తి 'ఇచ్చిపుచ్చుకోవడాలు ఉండాలిగా. మరీ నీ వంతో?' అన్నాడు. 'ఇది ఆపేస్తారా?' అంది రీటా దిగులుగా. 'రెండూ ఒకేసారి సాగవచ్చు. గుళ్లో బొమ్మలు చూడలేదూ?' అన్నాడు డేవిడ్.

మర్నాడు ఉదయం భార్యను అక్కున జేర్చుకొని డేవిడ్ చెప్పేసాడు. – 'నీకో రహస్యం చెప్పనా? నువ్వు ప్రశ్నలు రాసి పంపిన పత్రికలో నేను పార్ట్ టైమ్ జాబ్ చేస్తాను. పాఠకులు ఆ కాలమ్‌కు రాసిన ప్రశ్నలు చదివి, ఏరి, డాక్టరు గారి సమాధానాలు తెలుగులోకి తర్జుమా చేసివ్వడం నా పని. నా లెటర్‌పాడ్‌పైన చింపావు గానీ, క్రింద నేను ప్రత్యేకంగా వేయించుకొన్న డిజైన్ చింపలేదు. నీ చేతిరాత నాకు బాగా గుర్తే. నీ కోరిక ముందు నుంచీ తెలుసుకున్నాను.

రీటా ఆనందం పట్టలేకపోయింది. మొగుణ్ని ముద్దులతో ముంచెత్తింది– అంగుళం ఖాళీ లేకుండా.

ఇదీ రీటా కథ. ఆర్నెల్ల తర్వాత వచ్చేసరికి రాజారావు కనబడ్డాడు.

